వ్యాకోచం

ఆ పక్కవాటా వాళ్లకి మేడ మీది వాళ్లకీ, పక్కింటి వాళ్లకీ ఆల్ మోస్ట్ ఆల్ ఆ వీధిలో అందరికీ తెల్సిపోయింది. శంకరం, సుందరి విడాకులు పుచ్చేసుకున్నారవి.

ఇలా సుమారుగా పదేళ్ల నుంచి అనుకుంటున్నారు. ఎప్పటి కప్పుడే ఎందుకో గానీ వాళ్లందరి ఊహ తల క్రిందులవుతుంది.

పాపం వాళ్లందరూ అలా అనుకోడంలో కూడా తప్పులేదు. రావికి కారణం కూడా వుంది.

వాళ్లిద్దరూ భార్య భర్తలయినప్పటి నుండి కొట్టుకోని రోజంటూ లేదు. శంకరం పొద్దున్నే లేవగానే మొహం కడుక్కునేప్పుడు అరుస్తుంది. కాఫీ ఇచ్చేటప్పుడు అరుస్తుంది. పూజ చేసుకొనేటప్పుడు అరుస్తుంది. ఆ తరువాత భోజనం చేసేటపుడు అరుస్తుంది.

ఆఖరికి ఆఫీసుకి వెళ్లేటపుడు గదిలోకి వచ్చి తిట్టి మరీ సాగనంపుతుంది.

అలాగే మధ్యాహ్నం లంచ్ టైంలో ఫోన్ చేసి అరుస్తుంది. సాయంత్రం ఇంటికి రాగానే మళ్లీ రాత్రి పడుకునేపుడు ప్రోగ్రాం మామూలే.

వాళ్లిద్దరూ ఏ ఒక్క విషయంలో నూ ఒకళ్లకు ఒకళ్లు అసలు ఏకీభవించరు. ఇద్దరూ కూడా ఎడ్డెం అంటే తెడ్డం. కాబట్టి ఆ వీధిలో వాళ్లు అలా అనుకోడంలో తప్పులేదు.

ఆరోజు సాయంత్రం శంకరం ఇంటికి రాగానే సుందరి నవ్వుతూ ఎదురొచ్చింది.

శంకరానికి మొదట అర్థం కాలేదు. ఎందుకంటే తన పెళ్లాం గొంతు సాధారణంగా భౌ భౌ టైపు (పిచ్చి కుక్క టైపు)

మంచి మాటైన చెడు మాటైన కోపం వచ్చినా సంతోషం వచ్చినా ఒకటే మోడ్యులేషన్ అంతా భౌ భౌ అనే.



వస్తూనే అంది!

ఏమండీ ఈసారి మన వీధిలో మనిద్దరి గురించి ఏమనుకుంటున్నారో తెలుసా? మనం త్వరలో గ్యారంటీగా డైవోర్సు తీసుకుంటామట అంది. అందులో వార్తేముంది. ఆ మాట చాలా కాలం నుంచీ వాళ్లు అంటున్నదీ మనం వింటున్నదీ గదా అన్నాడు శంకరం.

నోనోనో అలా కాదు వాళ్లందరూ మన గురించి అలా అనుకుంటున్నారు. ఈసారి వాళ్ల చెప్పుతో వాళ్లే కొట్టుకోవాలి. దానికొకటే మార్గం.

రేపు వచ్చే నెలలోనే గదా మన మ్యారేజ్‌డే!

ఆరోజున బ్రహ్మాండమైన పార్టీ అరేంజ్ చేద్దాం. మనకు తెలిసిన వాళ్లందర్నీ మట్టాల్ని, స్నేహితుల్ని మొత్తం వీధిలో వాళ్లందరిన్నీ పిల్చి టాప్ అదిరి పోయేలా పార్టీ అరేంజ్ చేద్దాం.

ఆ పార్టీలో మనిద్దరం చెట్టా పట్టాలేసుకుని తిరుగుతోంటే వాసామి రంగా వాళ్లంతా కుళ్లుకు చావాలి. వీలవుతే ఇద్దరం కలిసి చక్కటి సినీ పాట కూడా పాడదాం; పెళ్లి రోజు "సినిమాలో పాట చాలా బాగుంటుంది. పి.బి.శ్రీనివాస్ సుశీల పాడిన ఆ పాట ప్రాక్టీస్ చేద్దాం ఓకేనా అంది.

ఓకె అనక పోతే ఆ రాత్రి తనకి ఫుడ్ వుండదని శంకరానికి తెల్సు. సరే అలాగే అన్నాడు.

సుందరి ఆ మర్నాడే పక్కింటి పిన్నిగార్ని తీసుకుని బజారువెళ్లింది. (పక్కింటి ఆవిడది సుమారుగా సుందరి వయసే. కాని ఇద్దరూ కూడా వాళ్లేదో చిన్న వాళ్లయినట్టూ రెండో వాళ్లు పెద్దవాళ్లయినట్టూ ఒకళ్లనొకళ్లు పిన్నిగారూ అని పిలుచుకుంటారు.)

తనకు ఆరొందలు రూపాయల్లో ఒక మంచి చీర జాకెట్టు కోసీలో ని "వైభవ్"లో తీసుకుని; ఓ అరవై రూపాయల్లో మొగుడికి ప్యాంటూ షర్టూ నాంపల్లి రోడ్లో ఫుట్‌పాత్ మీద తీసుకుని సాయంత్రం శంకరం ఇంటికి రాగానే మొగుడికి చూపించింది; ఎలా వున్నాయంటూ.

శంకరం తన ప్యాంటు షర్టూ చూసుకుని తెగ మురిసిపోయాడు. తనకి మరీ ఇంత ఖరీదైనవి ఎందుకు కొన్నావని అడిగాడు కూడాను; ఆ మీరు మరీను ఆఫీసుకెళ్లే మొగాళ్లకి ఆమాత్రం ఖరీదైనవి లేకపోతే ఎలాగా అంది సుందరి.

శంకరానికి తెలుసు ఆ బట్టలు మరీ చండాలమైనవని, తుఫాన్‌లో వరదబాధితులు కూడా అలాంటివి తొడుక్కోరని తెల్సు.

కానీ ఏం చేస్తాడు. కనీసం పెళ్లి రోజునైనా నోరు మూసుక్కూర్చుంటే తన వీధిలో జనాల్కి తమ మీద ఉన్న అభిప్రాయం మారొచ్చు అని నోరు మూసుక్కూర్చున్నాడు.

ఒక వారం రోజులుగా ఆ వీధిలో జనాలికి చాలా ఆశ్చర్యంగానే వుంది.

ఎందుకంటే వాళ్లు నవ్వుతూ సినిమాకి వెళ్లి ఇంటికి రాగానే ఒకళ్ల నొకళ్లు చెప్పులతో కొట్టుకుంటారు; అలాంటిది వీళ్లేనా అనుకుంటున్నారు. ఒక వారం రోజులే టైముందని సుందరి పెళ్లి రోజుకని మడత కాజాలు, నువ్వు పప్పేసి అర్సులూ, పిండి వంటలు చేసింది పెళ్లి రోజు కోసమని.

ఫిటింగ్ మాస్టర్స్

కథ, కార్టూన్లు: తాళ్లి సుబ్రహ్మణ్యం

ఏమైతేనే అందరూ ఎదురు చూస్తున్న పెళ్లిరోజు రానే వచ్చింది. ఆరోజు తెల్లవారు జామునే తను కుంకుడు కాయలతో తలంటుకుని, మిగిలిన రసంలేని పిప్పితో శంకరానికి కూడా తలంటి, తనూ శంకరం కొత్త బట్టలు కట్టుకుని గుడికి బయలు దేరారు.



శంకరం ఆంజనేయస్వామి గుడికి వెళ్దాం అన్నాడు.

సుందరి అదేం కదురదు అయ్యప్పస్వామి దేవాలయానికి వెళ్దాం అంది. అలాగేనని ఆంజనేయస్వామి గుడి ఆ దారిలోనే కదా ముందుగా ఆయన్ని దర్శించుకుందాం అన్నాడు శంకరం.

అవ్వచ్చు అలాగైతే ఆ దారి నుంచి వెళ్ళొద్దు. వేరే రోడ్డులోంచి వెళ్దాం అటు ఆంజనేయస్వామి గుడి తగల్దు డైరక్టుగా అయ్యప్పగుడికే చేరుకోంటాం అంది సుందరి తన మాటే నెగ్గాలన్న పట్టుదలతో. అది దేముడి విషయం కాబట్టి శంకరానికి కొద్దిగా బాధేసి ఎలాగైనే నువ్వు నీ దోవన నువ్వు అయ్యప్పగుడికి వెళ్లు నేను ఆంజనేయుని గుడికి వెళ్తాను అన్నాడు.

అంతే ఆ మాటతో సుందరికి అరికాలి మంట నెత్తికెక్కింది. ఇంక పిచ్చి రేగిపోయింది.

అసలు నీ ఉద్దేశ్యమేంటి నాకు గుడికి రావడం ఇష్టం లేకపోతే రానని చెప్పండి. అంతేగానీ వెదవ్వేషాలు వేయద్దు.

ఆ మాటతో శంకరం రెచ్చిపోయాడు. ఏంటే కూశావ్ నీయమ్మ. నాది ఎదవ్వేషాలా? ఎక్కువగా వాగావంటే పురుకొసా దబ్బనం పెట్టి నోరు కుట్టేస్తా అన్నాడు.

వాటితో నోరు కుట్టరు గోనె సంచులు కుడ్తారు నీ తెల్వి తగ లెయ్యా అంటూ పళ్లెంలో వున్న కొబ్బరి కాయ మొగుడి మొహాని కేసి కొట్టింది.

ఆ దెబ్బతో ముక్కుపచ్చడైన శంకరం ఏంటే కూశావ్ గోనె సంచులు కుడ్తారా అంటే నేన్నీకు గోనే సంచుల కుట్టే వాడిలా కనబడ్తున్నానా అంటూ సుందరిని వంగో పెట్టి గుద్దాడు దబీ దబీమని. ఆ గుద్దుకి సుందరి టాపదరి పోయేలా అరిచి గోనె సంచులు కుట్టే వాడితో తన పెళ్లి చేసి కొంప ముంచారంటు ఏడుపు మొదలు పెట్టింది.

నోరుముయ్ మళ్లా అదే కూతనన్ను గోనె సంచులు కుట్టేవాణ్ణి అంటావా అంటు సుందరి మీదకురికాడు.

ఆ పురకడంలో సుందరి చీరకుచ్చిళ్లు ఊడిపోయాయి, లంగా జాకెట్టుతో మిగిలింది.

ఏంట్రా సిగ్గులేదూ నా చీర లాగేశావ్ అంటూ సుందరి శంకరం ప్యాంటు షర్టూ గట్టిగా లాగడంతో అరవై రూపాయల బట్టలు కాస్తా పర్రుమని చిరిగి శంకరం లాగూ బనీన్‌తో మిగిలాడు. ఆపాటికే ఎదురింటివీ పక్కింటివీ అందరివీ కిటికీలు తెరుచుకున్నాయి. జనం అంతా మార్నింగ్ షో చూడ్డం మొదలెట్టారు. అప్పటికే ఇద్దరూ కాట్ల కుక్కల్లా కొట్టుకుంటున్నారు. సుందరి విసురుగా వెళ్లి ఆరోజు పార్టీకని చేసిన మడత కాజాలు డబ్బా శంకరం మీద బోర్లించేసరికి శంకరం మొహం ఒళ్లంతా. పాకం పాకం అయిపోయింది.

ఆ కోపంతో శంకరం గొడుగు తిరగేసి సుందరి పిర్రమీద లాగి కొట్టాడు. సుందరి పిర్ర కంది పోవడంతో ఈసారి అర్పులు తీస్కుని మొగుణ్ణి కొట్టింది. (వాటికంటే కంకర రాళ్లు కాస్త సున్నితంగా వుంటాయి).

అర్పులు దెబ్బకి శంకరం మూతీ ముక్కు వంకర పోయాయి. ఇద్దరూ కొట్టుకొంటూ గోడలు దూకి తరుముకుంటూ రోడ్డుమీద పడ్డారు. ముందు శంకరం పరిగెత్తుంటే వెనకాల కొబ్బరి చీపురుతో తరుముతూ, సుందరి, అలా పరిగెత్తి పరిగెత్తి తిరిగి చివరికి వాళ్ళింట్లోనే పడ్డారు మళ్లీ.

ఈ విధంగా ఇద్దరూ వీరకొట్టుడు కొట్టుకుంటూ అరుచుకుంటున్నారు. నిన్ను తగలెయ్య నీ బతుక్కి పెళ్లిరోజా, అది పెళ్లి రోజుగాదే నా ఖర్మ. ఏం పాపం చేసుకున్నానో గాని నాకు నువ్వు దొరికావు అంటూ నాలుగు వుతికాడు.

పొద్దున్నే తిన్న మినపరొట్టె అరిగే వరకూ ఒకళ్ల నొకళ్లు తన్నుకు చచ్చారు.

ఆ తరువాత ఓ అరగంటకి ఇంటి ఓనర్లు వచ్చి బట్టలు చిరిగి వళ్లంతా దెబ్బలతో నేలమీద పడి వున్న ఆభార్యా భర్తల్ని అంబులెన్సులో గాంధీ హాస్పిటల్ కి తీసుకెళ్లారు.

అంబులెన్స్ ఆ వీధి మలుపు తిరుగుతుండగా వాళ్లిద్దరూ పార్టీకి వచ్చిన చుట్టాలూ స్నేహితులు వీళ్లింటికి వస్తూ పాపం ఎవరో అనుకున్నారు. చేతిలో వున్న "బొకేలని" చూసుకుంటూ.

◆

అపూర్వ శక్తిగల ఉంగరం

మీరు ఇప్పుడు నిరాశ చెందకండి. శుభ ముహూర్తంలో గ్రహాల సారం తయారు చేయబడిన ఈ తాంత్రిక ఉంగరం ధరించడం వలన కోరుకున్న స్త్రీ లేదా పురుషుని వశం చేసుకునే వీలుంది. కఠిన హృదయులు కూడా మీ వశంలోకి వచ్చి, మీ అడుగుజాడలలో నడుచుకుంటూ మీ ఆజ్ఞను శిరసావహిస్తారు. ఇష్టపడిన వారితో వివాహం జరుగుతుంది. ఉద్యోగం దొరుకుతుంది. ప్రేతాత్మలతో మాట్లాడవచ్చు. కోర్టులో గెలిచే అవకాశం ఉంది. పరీక్షలలో ఉత్తీర్ణులవ్వవచ్చు. వ్యాపారంలో లాభం వస్తుంది. దుష్టగ్రహాలు శాంతిస్తాయి. జీవితం సుఖశాంతులతో నడుస్తుంది.

ఈ తాంత్రిక ఉంగరం యొక్క వెల రూ. 51/-24 గంటలలో వెంటనే ప్రభావం చూపిస్తుంది. మీ పేరు ప్రకారం అష్టధాతువులతో తయారుచేయబడుతుంది. చాందీవారి ప్రత్యేక సికిందర్ ఉంగరం వెల 151/- తపాలా ఖర్చులు అదనంగా చెల్లించవలసి ఉంటుంది. ఈ ఉంగరాల ప్రభావం ఎప్పుడూ తప్పుగా పనిచేయదు. వీటి ప్రభావం సరిగా కనుక లేకుంటే మీరు చెల్లించిన మూల్యానికి రెట్టింపు వాపసు చేయబడుతుంది. ఇది వాస్తవం కాదని నిరూపించగల్గినట్లయితే అట్టివారికి రూ. 1000/- నగదు రూపములో ఇవ్వబడుతుంది. ఒకసారి వాడి చూడండి. మీకే తెలుస్తుంది.

వి.పి.పి. ద్వారా తెప్పించుకునే చిరునామా:

KABIR ASHRAM (M/92)
P.O. Maira Barith (Gaya)